ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ పరీక్షల అంశంపై జరిగిన విద్యార్థుల ఆందోళనల్లో పోలీసుల చర్యను నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరపడంతో ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
2. కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ CRPF సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
3. వాణిజ్య నౌక ఎమ్వీ ఓమోర్ఫీ పై జరిగిన దాడిలో ఒక భారతీయ పౌరుడు ప్రాణాలు కోల్పోవడాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించి , భారత్‌లో ఉక్రెయిన్ రాయబారి డాక్టర్ ఒలెక్సాండర్ కు సమన్లు జారీ చేసింది.
4. బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడటంతో ఒడిశా , ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లలో రేపటి వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

## FINAL EVE LS-RS ADJOURN

నీట్ పరీక్షల అంశంపై జరిగిన విద్యార్థుల ఆందోళనల్లో పోలీసుల చర్యను నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో పెద్ద ఎత్తున ఆందోళన సృష్టించాయి. విపక్షాల నినాదాలు , గందరగోళం

కారణంగా లోక్‌సభ , రాజ్యసభ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయి , రేపటికి వాయిదా పడ్డాయి.

లోక్‌సభలో 2024 నాటి 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు- 2026'ను కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే దోషులకు 10 ఏళ్ల వరకు జైలు శిక్ష, 10 కోట్ల రూపాయల వరకు జరిమానాతో పాటు ఆస్తుల జప్తు వంటి కఠినమైన శిక్షలను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రతి రాష్ట్రం , కేంద్రపాలిత ప్రాంతంలో రోజువారీ విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేశారు. పోలీసు స్టేషన్‌లో సమాచారం నమోదైన రెండు నెలల్లోగా విచారణ పూర్తి చేయాలని , ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన మూడు నెలల్లోగా విచారణ ముగించాలని బిల్లు నిర్దేశిస్తోంది.
సాయంత్రం సభ తిరిగి సమావేశమైనప్పుడు ప్రతిపక్షాలు తమ డిమాండ్లపై ఆందోళనలు కొనసాగించారు.

కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఉద్దేశపూర్వకంగానే ఈ బిల్లుపై చర్చ జరగనివ్వడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ యువత ప్రయోజనాలు , భవిష్యత్తుకు సంబంధించిన ఈ ముఖ్యమైన చట్టం కోసం స్పీకర్ 6 గంటల సమయం కేటాయించారని, అవసరమైతే మరికొంత సమయం ఇస్తామని చెబుతూ చర్చకు సహకరించాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

బైట్ ... కిరణ్ రిజీజు, కేంద్ర మంత్రి

'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు- 2026' దేశంలోని కోట్లాది మంది యువత కష్టం , భవిష్యత్తు, ఆశయాలతో ముడిపడి ఉన్న అత్యంత ముఖ్యమైన చట్టమని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. పేపర్ లీకుల వంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టడానికి , బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవడానికి ఈ బిల్లు ఒక కీలక అడుగని ఆయన పేర్కొన్నారు. అన్ని పార్టీల సభ్యులు చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవాలని కోరారు.

బైట్ ... ఓం బిర్లా, స్పీకర్

అదే అంశంపై నిరసనల కారణంగా రాజ్యసభ కూడా రేపు ఉదయం 11 గంటల వరకు వాయిదా పడింది. సాయంత్రం 5 గంటల 15 నిమిషాలకు నాల్గవ వాయిదా తర్వాత ఎగువ సభ సమావేశమైనప్పుడు, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు- 2026' పై చర్చకు ప్రయత్నించారు. అయితే ప్రతిపక్ష ఎంపీలు తమ డిమాండ్లపై నినాదాలు చేస్తూ అడ్డుకున్నారు. సభను అడ్డుకుంటున్న విపక్షాల తీరును పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ వెలుపల తమను మాట్లాడనివ్వడం లేదని ఆరోపిస్తారని, తీరా ప్రభుత్వం చర్చకు రమ్మంటే సహకరించడం లేదని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని మోదీ కఠిన వైఖరితో ఉన్నారని , చర్చను నిలిపివేయడం సరికాదని ఆయన అన్నారు.

NSD

**EVE. VP PM RAJNATH - CRPF**

కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ CRPF సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఐక్యత, అంతర్గత భద్రతను కాపాడటంలో సిఆర్‌పిఎఫ్ అసాధారణ ధైర్యసాహసాలను , వృత్తిపరమైన నిబద్ధతను చాటుకుందని కొనియాడారు. ముఖ్యంగా దేశంలో మావోయిజాన్ని నిర్మూలించడంలో సిఆర్‌పిఎఫ్ చేసిన కృషి ఎంతో కీలకమైనదని, ఇది అనేకమంది జీవితాల్లో శాంతి , ప్రగతికి కారణమైందని ప్రధాన మంత్రి ప్రశంసించారు. CRPF దేశ భద్రతకు బలమైన స్తంభమని , వారి నిస్వార్థ సేవ , త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

NSD

**MEA-UKRAINE**

వాణిజ్య నౌక 'ఎమ్మీ ఓమోర్ఫీ ' పై జరిగిన దాడిలో ఒక భారతీయ పౌరుడు ప్రాణాలు కోల్పోవడాన్ని తీవ్రంగా పరిగణించిన విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత్‌లో ఉక్రెయిన్ రాయబారి డాక్టర్ ఒలెక్సాండర్ కు సమన్లు జారీ చేసింది. వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను ఖండించింది. ఇటువంటి చర్యలు అంతర్జాతీయ వాణిజ్యానికి , సముద్రయాన స్వేచ్ఛకు , భద్రతకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని పేర్కొంది. అమాయక పౌరులైన నావికుల ప్రాణాలను పణంగా పెట్టే ఇలాంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని , వీటిని వెంటనే నివారించాలని ఉక్రెయిన్ అధికారులకు భారత్ స్పష్టమైన సందేశాన్ని పంపింది.

NSD

## AYODHYA COURT- TEMPLE

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి దేవాలయంలో భక్తులు సమర్పించిన నగదు విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసులో ఉత్తరప్రదేశ్‌లోని ఒక ప్రత్యేక కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఎనిమిది మంది జ్యుడీషియల్ కస్టడీని కోర్టు ఈరోజు మరో 14 రోజులు పొడిగించింది. జిల్లా జైలులో ఉన్న నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. దేవాలయ విరాళాల దొంగతనం , నిధుల అవకతవకలకు సంబంధించిన ఈ కేసులో విచారణ కొనసాగుతున్నందున కోర్టు ఈ కస్టడీ పొడిగింపు ఆదేశాలను జారీ చేసింది.

NSD

### HC-HYDRAA:

తెలంగాణలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తొలంలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. సెక్రటరీ ర్యాంకు స్థానంలో ఉన్న అధికారి కోర్టు ధిక్కరణ సరికాదన్న హైకోర్టు రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను ఓ ఉన్నతాధికారి ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని

పేర్కొంది. ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించిన హైకోర్టు... ఏవీ రంగనాథ్‌పై ప్రస్తుతం 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నట్లు తెలిపింది. ఒక ఉన్నతాధికారిపై ఇన్ని పిటిషన్లు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. కాగా, అంతకుముందు కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణలో భాగంగా ఏవీ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేశారు.

HYD -PTC

**REV. DAY IMD WEATHER**

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడటంతో ఒడిశా , ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లలో రేపటి వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఒడిశాలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెడ్ అలర్ట్ జారీ చేసింది. వీటితో పాటు ఢిల్లీ , చండీగఢ్, హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, విదర్భ ప్రాంతాలలో కూడా రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం వరకు ఒడిశా , పశ్చిమ బెంగాల్ , ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాల వెంబడి మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఐఎండీ హెచ్చరించింది. కాగా, రాబోయే రెండు రోజులు కోస్తాంధ్రాలో కొన్ని చోట్ల వేడి , ఉక్కపోత వాతావరణం కొనసాగే అవకాశం ఉంద ని పేర్కొంది.

NSD

**TOURISM-AIR INDIA**

భారతదేశాన్ని అంతర్జాతీయ పర్యాటకులు ఇష్టపడే ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు, ఐకానిక్ 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' బ్రాండ్ కింద పర్యాటక మంత్రిత్వ శాఖ - ఎయిర్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎయిర్ ఇండియాకు ఉన్న విస్తృతమైన అంతర్జాతీయ నెట్‌వర్క్ ను, దేశంలోని వైవిధ్యభరితమైన పర్యాటక ఆకర్షణలను ఉపయోగించుకుని కీలక అంతర్జాతీయ మార్కెట్లలో దేశ ఉనికిని బలోపేతం చేయనున్నట్లు సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్

పేర్కొన్నారు. ఈ ఉమ్మడి ఉమ్మడి భాగస్వామ్యంలో భాగంగా నూతన కార్యక్రమాలను తీసుకురానున్నారు. ఈ భాగస్వామ్యం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించి , భారతదేశ వైవిధ్యాన్ని అనుభూతి చెందేలా చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**SWATI::MADHVI EPP 27.07.2026**

**FINAL EVE LS-RS ADJOURN**

**Both the Houses of Parliament were adjourned for the day following uproar by opposition parties on alleged police action during students' protest over NEET issue.**

In the Lok Sabha, the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 was introduced today. The Bill seeks to amend the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024. Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh introduced the Bill in the House. The legislation incorporates several significant provisions, including stringent penalties such as imprisonment for up to ten years, fines of up to ten crore rupees, and the seizure of the properties of convicted offenders. To ensure the expeditious disposal of cases, the legislation mandates that every State Government and Union Territory Administration establish Special Fast Track Courts for the day-to-day trial. It further provides that investigations into offences must be completed within two months from the date the information is recorded at the police station. The trials must be concluded within three months from the filing of the chargesheet.

**When the House met after the third adjournment at 5 PM, Presiding Officer Krishna Prasad Tenneti tried to take up the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 for discussion. However, Opposition MPs were on their feet sloganeering and demanding withdrawal of FIRs filed against students during the protest on the NEET issue. Mr Tenneti urged the opposition Members to participate in the discussion.**

**Parliamentary Affairs Minister Kiren Rijiju alleged that Congress and its allies are deliberately not allowing the debate on the Bill. He said, the Speaker has given six hours of time for this important legislation and more time can be given if needed. He appealed to the opposition members to participate the discussion as it is in the interest and future of the country’s youth.**

**(BYTE-RIJIJU)**

**As the pandemonium continued, the presiding officer adjourned the House till 11 AM tomorrow.**

Earlier, when the House reassembled after the second adjournment at 2 PM, Speaker Om Birla tried to take up discussion on the bill. However, the opposition members continued their sloganeering demanding withdrawal of FIRs filed against students during the protest on the NEET issue.

Parliamentary Affairs Minister Kiren Rijiju said that sufficient time has been allocated for the Bill and a large number of amendment notices have also been received. He said, the number of amendment notices submitted by the members clearly shows that they want to express their views on this matter. The Minister expressed concern over the behaviour of opposition parties, saying that the youth of the country are closely watching this issue. Mr Rijiju said, disrupting discussion on such an important Bill sends a very wrong message.

Speaker Om Birla said that the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 is an important legislation connected with the future, hard work, and aspirations of crores of youth of the country. He said this Bill is a significant step towards effectively curbing crimes such as paper leaks and ensuring strict punitive provisions against those responsible. Mr Birla urged members that this Bill should be discussed, and members from all parties should present their views on it. He said, 91 amendments have been received on this Bill, which clearly indicates that there is a wide range of opinions that must be heard. The Speaker said that in a democracy, the expression of diverse views and opinions is its greatest strength. Mr Birla said that sloganeering and disruptions do not contribute to meaningful deliberation and appealed to members to allow a proper discussion on this legislation. He said, six hours have been allocated for the debate, and it can also be extended, in accordance with the sense of the House.

**(Byte - Om Birla)**

Despite repeated appeals from the Speaker, the opposition members continued with their protest, which led to adjournment of the House till 5 PM.

Earlier, when the Lok Sabha met after the first adjournment at 12 noon, the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 was introduced. During the introduction of the Bill, the opposition

members were on their feet demanding discussion of alleged police action during recent student protests over the NEET issue. Speaker Om Birla said that members across political parties had been demanding deliberation on the issue of NEET and the bill introduced in the lower House is an initial step towards reform. He stated that the bill is of significant importance and requires a comprehensive discussion, reflecting both the will of the House and the sentiments of the nation. Mr Birla urged members to express their views and opinions so that effective measures can be taken to address issues related to the examination system in the country. The Speaker appealed to all members to extend their cooperation and participate actively in the discussion on this important bill, but the opposition members were sloganeering over the alleged police action on student protests. As the pandemonium continued, the Speaker adjourned the House till 2 PM.

When the Lok Sabha assembled for the day at 11 AM, Lok Sabha Speaker Om Birla congratulated India's star weightlifters Mirabai Chanu, Chanambam Rishikanta Singh, Raja Muthupandi and Para-powerlifter Jhandu Kumar on winning medals at the 23rd Commonwealth Games in Glasgow, Scotland. He said, Indian athletes have delivered an outstanding performance during the Games. Mr Birla also congratulated their coaches and Team India on this historic achievement, and conveyed best wishes for their bright future.

When the Speaker tried to take up the Question Hour, the opposition members raised the issue of alleged police action during students' protest. He said that during Question Hour, no other issues or matters will be taken up. He urged opposition members to cooperate in conducting the Question Hour smoothly. Mr Birla said, creating disruptions during Question Hour is not appropriate. The Speaker said, for the past few days, he has been observing the conduct and behaviour of some Members, which is not in accordance with the dignity and decorum of the House. Mr Birla warned that he will be forced to take action against those Members who are attempting to undermine the traditions and decorum of the House.

**Meanwhile, Rajya Sabha has also been adjourned till 11 AM tomorrow over the same issue.**

**When the Upper House met after the fourth adjournment at 5.15 PM, Deputy Chairman Harivansh tried to take up the Prevention of Insults to National Honour (Amendment) Bill, 2026 for discussion. But the opposition MPs started sloganeering, pressing their demand.**

**Parliamentary Affairs Minister Kiren Rijiju condemned the conduct of the opposition parties for obstructing the proceedings of the House. He said, despite repeated appeals, the Congress is still not cooperating. Mr Rijiju said, outside Parliament, Congress leaders claim that they are not allowed to speak in Parliament, but when the government is requesting them to participate in the discussion, they are not doing so. He said, Prime Minister Narendra Modi has taken a strong stand on this issue and preventing discussion is not right.**

**(BYTE: KIREN RIJIJU)**

**As the uproar continued, the Deputy Chairman adjourned the House for the day.**

Earlier, when the Upper House reassembled after the third adjournment at 3 PM, Deputy Chairman Harivansh tried to take up the Prevention of Insults to National Honour (Amendment) Bill, 2026 for discussion. But opposition members started sloganeering and trooped into the well. He appealed to the protesting members to go back to their seats and allow the House to function. Amid din, he adjourned the House till 5.15 PM.

When the House met after the second adjournment at 2 PM, Minister of State for Home Nityanand Rai moved the Prevention of Insults to National Honour (Amendment) Bill, 2026 for discussion. It aims to further amend the Prevention of Insults to National Honour Act, 1971. The proposed legislation seeks to give Vande Mataram the same statutory protection as the national anthem, Jana Gana Mana. Deputy Chairman Harivansh tried to run the House, but the opposition carried on their sloganeering over the alleged police action on student protest. As the ruckus continued, the Deputy Chairman adjourned the House till 3:00 PM.

When the House reassembled after the first adjournment at 12 noon, the opposition again started protesting over the alleged police action on students. Due to the ruckus, Chairman C P Radhakrishnan adjourned the House till 2:00 PM.

When the House assembled to begin its proceedings at 11 AM, Union Ministers laid papers on the table. The report of the Department-related Parliamentary Standing Committee on Chemical and Fertiliser was tabled. Then, Chairman Radhakrishnan allowed the Leader of the Opposition, Mallikarjun Kharge, to raise his issue. He demanded discussion on alleged police action against students under rule 267. Amid the uproar by the

opposition members, the House was adjourned till 12 noon.

**DIPENDRA/ANUPAM/ANAND/MAIL/1750 HRS**

**GAURAV DP-I 27.07.2026**

**REV. DAY IMD WEATHER**

**The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Odisha, Chhatisgarh and Gangetic West Bengal till tomorrow, as deep depression forms over Bay of Bengal. The Met department also** issued a red colour warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Odisha for the day. The weather agency further predicted heavy to very heavy rainfall over Delhi, Chandigarh, Haryana, Himachal Pradesh, Punjab, Uttar Pradesh, Uttarakhand, and Vidarbha till tomorrow.

IMD has advised fishermen not to venture into the northwest Bay of Bengal and along and off the coasts of Odisha, West Bengal, and north Andhra Pradesh till Wednesday. Fishermen have also been advised not to venture into the central and northeast Bay of Bengal till tomorrow.

Meanwhile, hot and humid weather conditions are likely to prevail at isolated places over Coastal Andhra Pradesh during the next two days.

**<><><> VISHNU/1344 HRS**

**GAURAV EP-I 27.07.2026**

**EVE. VP PM RAJNATH - CRPF**

Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi and Defence Minister Rajnath Singh today extended greetings to all personnel of the Central Reserve Police Force (CRPF) on their Raising Day. In a social media post, Mr Radhakrishnan said that with exemplary courage, unwavering dedication and the highest standards of professionalism, the CRPF has made an invaluable contribution to safeguarding the nation's unity, integrity and internal security. He added that the nation salutes its brave personnel for their valour, sacrifice and steadfast devotion to duty.

Mr Modi said that the CRPF has distinguished itself through its unwavering courage and commitment to duty. From safeguarding internal security to serving citizens during challenging situations, CRPF personnel have always placed the nation first. Prime Minister said that their efforts in

eliminating the menace of Maoism are particularly notable and have contributed to peace and progress in the lives of several people.

Defence Minister Rajnath Singh also extended greetings to the CRPF personnel and their families on this occasion. He said that CRPF is the symbol of unwavering courage, exceptional professionalism and selfless service. The Defence Minister added that the CRPF stands as one of the strongest pillars of India's internal security. He emphasized that the unmatched dedication, countless sacrifices and steadfast commitment of CRPF to safeguard the nation and strengthen its unity inspire every Indian.

**<><>AMAN/SAMARTH/1430 HRS**

**SWATI EP-I 27.07.2026**
**MEA-UKRAINE**

The External Affairs Ministry today summoned the Ukrainian Ambassador to India, Dr. Oleksandr Polishchuk, following the attack on commercial vessel MV OMORFI in which an Indian national was killed. Conveying its serious concern over the incident, the Ministry condemned such attacks on commercial shipping in the strongest terms, underscoring their adverse impact on the safety of maritime navigation, freedom of navigation, and international commerce. The External Affairs Ministry said in a statement that the Ambassador was requested to convey to the Ukrainian authorities India's strong concerns over the targeting of commercial vessels. The Ministry reiterated that such actions endanger the lives of innocent civilian seafarers, are unacceptable and must be avoided.
<><><> **SUPARNA/1537 HRS**

**SWATI EP-I 27-07-26**

**AYODHYA COURT- TEMPLE**

In Uttar Pradesh, a special court today extended the judicial custody of all eight accused in the alleged Ram temple donation theft case by 14 days. The accused were produced before the court virtually from the district jail. The case relates to the alleged embezzlement of cash donations made by devotees at the Shri Ram Janmabhoomi Temple in Ayodhya.

<><><>**JPG/PTI/1740 HRS**

**SWATI EP-I 27.07.2026**

**TOURISM-AIR INDIA**

The Tourism Ministry has collaborated with Air India to promote the country as a preferred global tourism destination under the iconic Incredible India brand. In a social media post, Culture and Tourism Minister Gajendra Singh Shekhawat said, the partnership will leverage Air India’s extensive global network and India’s diverse tourism offerings to strengthen the country’s presence in key international markets. He said that the collaboration will include joint destination campaigns, promotion of stopover tourism, and exploration of initiatives such as a Visit India Pass. Mr Shekhawat highlighted that the partnership will inspire more travellers from across the world to experience India’s timeless, diverse and unforgettable attractions.

<><><>**NITIKA/BHANU/1754 HRS**